ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
గురువారం 7 నవంబరు 2024

ఎర్రకుంటను కాపాడాలి



సీపీఎం నేతలు, నేదునూరు రైతులు
మట్టిపోసి నీరు నిల్వకుండా చేశారు
చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గోపాల్‌కు వినతి

8

శంషాబాద్ బంద్ సంపూర్ణం



విశ్వహిందూ పరిషత్ సభ్యుల భారీ ర్యాలీ
దుండగులను త్వరగా పట్టుకోవాలని ఏసీపీకి వినతి

8



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

గురుకుల వ్యవస్థ నిర్వీర్యానికి కుట్ర

» బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మొయినాబాద్ నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) కోడింగ్ పాఠశాలలను తొలగించడంతో పాటు గురుకుల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పెద్దమంగళారం కోడింగ్ పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రెండు నెలల నుంచి కోడింగ్ ఎడ్యుకేషన్ తప్ప అకాడమిక్ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు లేరని.. దీంతో టెన్త్ స్టూడెంట్స్ ఇక్కడి నుంచి వెళ్లిపోయారని, 5వ తరగతిలో ప్రవేశాలు తీసుకోకుండా నిలిపి వేశారని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, కోడింగ్ పాఠశాలలను ఏర్పాటు చేసి మారుమూల గ్రామాల్లోని విద్యార్థులకు ప్రవేశపరీక్షలు నిర్వహించి సీట్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం కోడింగ్ అకాడమీని ఎత్తేసే కుట్ర చేస్తుందన్నారు. ఆయనతో పాటు కె అనంతరెడ్డి, డి అంజనేయులు, జి జయవంత్, నర్సింహారెడ్డి, డప్పు రాజు, సంజీవరావ్, పరమేష్ ఉన్నారు.

దివ్యాంగులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుల సర్వేలో దివ్యాంగుల సంఖ్య తేల్చి అందుకు తగ్గట్టుగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాల్ల జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన వీహెచ్‌పీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకూ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌నాయక్, ప్రధాన కార్యదర్శి గువ్వల యాదయ్య నాయకులు బాల్‌రాజ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పరిశ్రమ దగ్ధం

రూ.30 కోట్ల విలువైన ఆస్తి నష్టం.. నందిగామలో ఘటన



అగ్నిప్రమాదంలో నేలమట్టమైన కంసాన్ హైజెనిక్ పరిశ్రమ

షాద్‌నగర్/నందిగామ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నందిగామ మండల కేంద్రం శివారులోని కంసాన్ హైజెనిక్ పరిశ్రమలో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీగా మంటలు చెలరేగడంతో పరిశ్రమ పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.30 కోట్ల ఆస్తినష్టం జరిగింది. ఆ సమయంలో పరిశ్రమలో పని చేస్తున్న 50మంది కార్మికులు దట్టమైన పొగలను గుర్తించి బయటకు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కంసాన్ హైజెనిక్ పరిశ్రమలో చిన్నారులకు ఉపయోగించే డైపర్స్‌లను తయారు చేస్తుంటారు. సోమవారం పరిశ్రమకు కావల్సిన సుమారు రూ.2కోట్లు విలువ చేసే ముడి సరుకుని కొత్త షెడ్డులో భద్రపర్చారు. షార్ట్ సర్క్యూట్ వల్ల వచ్చిన మంటలు మెల్లమెల్లగా పక్కనే ఉన్న ముడి సరుకులకు అంటుకోవడం, అందులో ఎక్కువగా పత్తితో తయారు చేసిన వస్తువులు ఉండటంతో ఒక్క సారిగా పెద్ద ఎత్తున్న దట్టమైన పొగ అలుముకుంది. ఆలోపే పక్కనే డైపర్స్ తయారు చేసే పరిశ్రమల్లోకి కూడా భారీగా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ మురళీ మనోహర్ రెడ్డి, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రవణ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదు ఫైర్ ఇంజన్లతో పరిశ్రమలో చెలరేగిన మంటలను అదుపులోకి తెచ్చారు. పరిశ్రమ స్థాపించిన రెండేళ్లలోనే అగ్నికి ఆహుతి కావడంతో యజమాని అశోక్ గెల్‌హాడ్ విచారం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.



ఉబికిన గంగ

ఉమ్మడి జిల్లాలో దండిగా భూగర్భ జలాలు

వికారాబాద్ జిల్లాలో 8.69మీటర్లు పెరుగుదల
రంగారెడ్డిలో 6.38 మీటర్లు
శివార్లలోనూ ఆశాజనకంగా భూగర్భజలాలు
యాసంగి పంటలకు ఢోకా లేనట్టే

ఉమ్మడి జిల్లాలో భూగర్భ జలాలు దండిగా ఉన్నాయి. వానాకాలంలో కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండటంతో గంగమ్మ పైపైకి వచ్చేసింది. సగటు భూగర్భ నీటిమట్టం కంటే అధికంగా జలాలు ఉండటంతో ఈ ఏడాది వ్యవసాయానికి ఏ ఢోకాలేదు. భూగర్భ జలాలు ఆశాజనకంగా ఉండడంతో వేసవిలో శివారు ప్రాంతాలకు తాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశం లేదు. ఇప్పటికీ వర్షాలు కురుస్తుండటంతో జలమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురవడంతో ఉమ్మడి జిల్లాలో దండిగా భూగర్భజలాలు పెరిగాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో భూగర్భజలాలు పెరగడం గమనార్హం. ఈ వానాకాలం సీజన్‌లో ఉమ్మడి జిల్లాలో సగటుకు మించి వర్షపాతం నమోదైన విషయం తెలిసిందే. దాదాపు అన్ని మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో చెరువులు, కుంటలు నిండాయి. ఈ కారణంగా వానాకాలం పంటల విస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగింది. అక్టోబర్ నెలాఖరునాటికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూగర్భజలాల పరిస్థితిపై భూగర్భ జలవనరుల శాఖ వివరాలను వెల్లడించింది. వీటి ప్రకారం గత మే నెలతో పోలిస్తే అక్టోబరు నాటికి రాష్ట్రంలో సగటు భూగర్భ నీటిమట్టం 4.98 మీటర్లు పెరిగింది. రాష్ట్రంలోనే అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో 8.69 మీటర్ల భూగర్భ జలాలు పెరగడం విశేషం. అలాగే రంగారెడ్డిజిల్లాలో 6.35 మీటర్ల భూగర్భ నీటి

మిగతా 7వ పేజీలో...

గత ఏడాదితో పోలిస్తే 53 శాతం

గత ఏడాది అక్టోబరు నెలతో పోలిస్తే రంగారెడ్డి జిల్లాలోని 53శాతం బోర్లలో నీటి మట్టం పెరిగింది. వికారాబాద్ జిల్లాలో రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. వికారాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 352.7మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, అంతకు మించి 417.3 మి.మీ వర్షం కురిసింది. అంటే దాదాపు 18శాతం అధిక వర్షపాతం నమోదైంది. కానీ ఇక్కడ దాదాపు రెండున్నర శాతం భూగర్భజలాలు గత ఏడాది కంటే తక్కువగా ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలో భూగర్భజలాల పరిస్థితి (మీటర్లలో)

జిల్లా	31 మే 2024	31అక్టోబరు 2024	పెరుగుదల శాతం
రంగారెడ్డి	14.06	7.71	6.35
వికారాబాద్	16.46	7.77	8.69
మేడ్చల్	13.94	8.84	5.10



వర్గీకరణ అమలు చేయకపోతే

యుద్ధమే

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

మహేశ్వరం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి సర్కార్‌తో యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే ఉద్యోగాలు భర్తీ చేయడమంటే మాదిగల భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టడమే అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు పరిచేంతవరకు ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని, లేదంటే ఎమ్మార్పీఎస్ చేయబోయే ధర్నాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో మేమే మొదట వర్గీకరణ అమలు చేస్తామని, అన్ని నోటిఫికేషన్లకు వర్తించేలా ఆర్డినెన్స్ తెస్తామని రేవంత్ మోసపూరిత మాటలు చెప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండానే 11 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం వల్ల మాదిగ, మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోయారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుగల్ల బాబు, బక్కని రవి, మద్దిలేటిమాదిగ, రాంచందర్, ప్రశాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఇంటింటి కుటుంబ సర్వే దేశానికే తలమానికం

అపోహలకు తావులేదు..
పుకార్లు నమ్మకండి
రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగించేది లేదు
సర్వేకు వచ్చిన వారికి పూర్తి వివరాలు అందించండి
సర్వే ఆధారంగా కొత్తవారికి సంక్షేమ పథకాలు
శంకర్‌పల్లి మున్సిపల్‌లో సర్వేను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

శంకర్‌పల్లి, నవంబరు6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని భవానీనగర్‌లో ఉన్న పోచమ్మదేవాలయం ప్రాంగణంలో బుధవారం ఆయన సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమీపంలోని ఇళ్ల వద్దకు సిబ్బందితో కలిసి వెళ్లి సర్వే స్టిక్కర్లను అతికించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కుటుంబ సర్వేను నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైందని, ఈ కార్యక్రమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాల ప్రాతిపదికగా 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని స్పష్టం చేశారు. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తమ వివరాలు తెలిపితే రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, పింఛన్‌లు పోతాయనే అపోహ వీడాలని, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 150 ఇళ్లకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించడం జరిగిందని, 10మంది ఎన్యూమరేటర్లపై ఒక సూపర్‌వైజర్ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని కోరారు. జిల్లాలోని 21 మండలాలలో 2లక్షల 66వేల 682 కుటుంబాలకు సంబంధించి సర్వే నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ఇందుకుగాను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 5344 మంది ఎన్యూమరేటర్లు ఈ సర్వేలో పాల్గొంటారని వివరించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గతంలో జిల్లా వ్యాప్తంగా 3లక్షల 34వేల 185 ఇళ్లు ఉండగా, ప్రస్తుతం 6లక్షల 57వేలకు పైగా ఇళ్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సీపీవో సౌమ్య, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, డీపీఓ సురేష్‌మోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, తహసీల్దార్ సురేందర్, కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకయ్యగౌడ్ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్, రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే షురూ..

రంగారెడ్డి అర్బన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమైంది. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం శంకర్‌పల్లిలో ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. జిల్లాలోని ఎనమిది అసెంబ్లీ నియోజవర్గాల్లో ప్రజాప్రతినిధులు ఈ సర్వేను ప్రారంభించారు. షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆమనగల్లులో ప్రత్యేకాధికారి ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లు బుధవారం నుంచి మూడు రోజుల పాటు తొలుత ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తిస్తారు. ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9 నుంచి వివరాలు నమోదు చేస్తారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు తెలియజేయాలో అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే జరిగే తీరును పరిశీలించారు. షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.



పీహెచ్‌సీలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

నెల రోజులుగా విధులకు డుమ్మా
సీరియస్ అయిన కలెక్టర్ నారాయణరెడ్డి

శంకర్‌పల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ టోనీ నెలరోజుల నుంచి విధులకు గైర్హాజరు అవుతుండటంతో ఆయనను కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రి నిర్వహణ సక్రమంగా లేదంటూ వైద్యురాలు రేవతితో పాటు సూపర్‌వైజర్ ఆగ్నెస్, కాంటింజెంట్ వర్కర్ శ్రీనివాస్‌కు మెమోలు జారీ చేశారు. బుధవారం శంకర్‌పల్లిలోని పలు కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, భూ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో సమస్యలపై ఆరా తీశారు. బడి పరిసరాలలో అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన ఎమ్మార్సీ భవనాన్ని కూల్చివేసి మట్టికుప్పలు, పిచ్చిమొక్కలు తొలిగించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరిసరాలు పిచ్చిమొక్కలతో నిండి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. నెల రోజుల అనంతరం తాను శంకర్‌పల్లికి వస్తానని.. అప్పటిలోగా మార్పు కనిపించాలని, లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ టోని గైర్హాజరుపై సీరియస్ అయ్యారు.

గజగజ



పెరుగుతున్న చలి తీవ్రత

» రాత్రి వేళల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
» తాళ్లపల్లిలో 14.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
» సాయంత్రం నుంచి చలిగాలుల ఉధృతం
» బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)



ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గడిచిన వారం రోజులుగా చలిగాలుల ఉధృతి పెరగడంతో అనేక ప్రాంతాల్లో 15 డిగ్రీలలోపుగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదుకావడం గమనార్హం, రంగారెడ్డిజిల్లా తాళ్లపల్లిలో 14.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, వికారాబాద్ జిల్లా మర్పల్లి, మోమిన్‌పేటలలో 14.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొండాపూర్‌లో 16 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే మెయినాబాద్, చౌదరిగూడలలో 14.7డిగ్రీలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, షాబాద్, ఫరూరులలో 14.8డిగ్రీలు, బంట్వారంలో 14.9డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలాఉంటే పగలు ఎండలు బాగానే ఉంటున్నప్పటికీ సాయంత్రం తరువాత చలిగాలులు మొదలవుతున్నాయి. దీంతో రాత్రి వేళ బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. సీజన్ ఆరంభంలోనే చలి వణికిస్తుండడంతో రాబోయే రోజులు ఎలా ఉంటాయోనని జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నగర శివార్లలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలిని తట్టుకునే దుస్తులను ధరిస్తున్నారు. దీంతో మార్కెట్లలో స్వెటర్‌లు, జర్కిన్లు, మంకీ క్యాప్‌లు, దుప్పట్ల కొనుగోళ్లు మొదలయ్యాయి.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,1.00,6.00,11.00
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.35,4.30,7.25,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20,7.15
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00,1.45,7.55
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 8.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,7.55
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,7.55
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.15,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.30,5.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.00,8.25
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,8.05
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 2.35,7.55
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 11.15,5.15
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.40
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.50
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,7.40
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,7.30
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,8.15
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25,7.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.15,8.00
Cinepolis సుధా - శాలిబండ 12.00,4.50
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.25,4.45,7.40,10.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.30,4.20,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,7.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.30,7.30,10.45
రాధిక - కాప్రా 10.50,4.30,7.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,10.20
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.40,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,10.40
సినిమాస్ - బాలానగర్ 2.00,10.40
సినిమాస్ - చందానగర్ 2.00,10.40
సినీటౌన్ - మియాపూర్ 2.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.30pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.30,3.30,8.00,10.55
సైబ్రమాల్ - సనత్‌నగర్ 11.00,10.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
షాషహెన్‌షా - చింతల్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,7.50
లక్ష్మీకళ - మూసాపేట 11.15,2.30,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.40,4.35,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.55

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 2.00pm
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,6.30
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ముసారాంబాగ్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
CN గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
బృందావన్ ఎ/సి - ఆర్మూర్

NTR CINEMAS



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.05pm

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.25,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.25,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.50pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.25pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45pm
PVR ప్రిస్టేన్ మాల్ - గచ్చిబౌలి 4.15pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.50,7.45
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.25pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.15,3.40,7.05
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.15
సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.40pm
సినిమాస్ - చందానగర్ 1.35pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.00pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.40pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.00

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇసిఐఎల్ 11.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.15pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,7.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.45,7.50,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 1.00,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.55,11.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,11.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.05,11.00
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 1.30,7.50
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.00,8.00
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.50,8.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30,7.40
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,8.00
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,4.50,10.30
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25,7.45
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.40,7.50
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,4.25
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.00,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,11.15
Cinepolis సుధా - శాలిబండ 1.05,6.45
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.45,11.15
సత్యం - అమీర్‌పేట్ 4.40pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,7.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.35
ఏషియన్ రాధిక - కాప్రా 4.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.55,7.55
సినిమాస్ - బాలానగర్ 1.55,7.55
సినిమాస్ - చందానగర్ 1.55,7.55
సినీటౌన్ - మియాపూర్ 5.20,8.15
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.20,8.15
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30am
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,10.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,5.00,10.55
సైబ్రమాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 1.40pm
లక్ష్మీకళ - మూసాపేట 11.30am
మూవీమ్యాక్స్ - మౌలాలి 12.30pm తరువాత 7.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00,4.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,4.30

GLOBAL CINEMAS RELEASE


రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్రమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ANWIKA ARTS - 9246547212

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ముసారాంబాగ్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
భవాని 70 ఎంఎం - కొత్తకోట
శ్రీరామ 70 - నాగర్‌కర్నూల్
శ్రీనివాస 70 - చొప్పదండి
తిరుమల 70 - గజ్వేల్
నేషనల్ 70 ఎంఎం - కల్వకుర్తి
రామకృష్ణ 70ఎంఎం - ఎల్లారెడ్డిపేట
శివశక్తి 70ఎంఎం - తాండూర్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్రమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

PARAM JYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,3.25
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 4.25,10.10
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.20,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 8.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.50pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.05pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.00pm
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.35pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 8.00pm
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,7.50
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 8.05pm
మంత్రామాల్ - అత్తాపూర్ 8.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.05pm
సుధ - శాలిబండ 2.30pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.30pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.45pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
సినిమాస్ - బాలానగర్ 1.50pm
సినిమాస్ - చందానగర్ 4.50pm
సినీటౌన్ - మియాపూర్ 8.00pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.00pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30pm
లక్ష్మీకళ - మూసాపేట 11.30am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.40pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్రమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ముసారాంబాగ్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
CN గెలాక్సీ 70 - ఖమ్మం
బృందావన్ 70 - ఆర్మూర్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సైబ్రమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS

UNANIMOUS DIWALI BLOCKBUSTER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,5.30,8.10,11.00
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.05,4.10,7.15,7.30,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.45,4.00,7.15,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.15,12.45,4.00,7.15,7.55,10.30,11.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.45,7.45,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.45,1.00,4.15,7.30,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,1.00,4.15,4.40,7.30,7.55,10.45
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.15,4.30,7.45,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.30,12.45,4.00,7.15,7.55,10.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 9.45,1.00,4.15,7.30,7.55,10.45
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 9.45,1.00,4.15,7.30,10.45
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.30,12.45,4.00,7.15,10.30
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 9.50,1.05,4.20,7.35,10.50
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.15,3.40,4.30,7.45,11.00
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.00,4.30,7.15,7.45,10.50,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,10.30,11.00
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.05,4.20,7.35,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.50,7.20,8.05,10.35
సుధా - శాలిబండ 1.35,4.50,8.05,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,4.30,7.30,7.45,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.20,7.45,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.35,7.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.45,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,4.30,7.35,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,7.30,10.35
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.25,4.35,7.25,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.10,4.20,7.30,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.25,4.45,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,4.30,7.00,10.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,2.00,5.00,8.00,10.45
సైబ్రమాల్ - సనత్‌నగర్ 10.00,7.45,10.30
టివోలి - సికింద్రాబాద్ 10.40,1.30,7.40,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.50,7.40,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట 9.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,2.00,4.20,8.15,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.30,4.45,7.50,8.10,10.55


వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,6.15,9.30
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సర్తాజ్ 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సుదర్శన్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
ASIAN ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00







విన్నర్



నాన్న కలలను తనదిగా చేసుకుంది. అందుకు కష్టాన్ని పెట్టుబడిగా పెట్టింది. సవాళ్లను స్వీకరించి... రోజుకు మూడు గంటలు బస్సులో ప్రయాణించి... టెన్నిస్ సాధన చేసింది. ఆర్థిక పరిస్థితులు అవరోధంగా మారినా... పట్టుదలతో నేడు భారత నంబర్ వన్ క్రీడాకారిణిగా ఎదిగింది. సానియా మీర్జా తరువాత ఈ ఘనత సాధించిన తెలుగు రాష్ట్రాల క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించిన 24 ఏళ్ల **యామలపల్లి సహజ** విజయ ప్రస్థానం 'నవ్య'కు ప్రత్యేకం.

సహజ.. నంబర్ వన్

"అమ్మాయిలు కూడా అబ్బాయిల్లానే స్వశక్తితో ఎదిగా, నచ్చిన రంగంలో రాణించాలనేది మా నాన్న భవానీ కుమార్ ఆకాంక్ష. నాన్న ఆశయాలకు అనుగుణంగా ఎదిగి, ఆయనకు మంచి పేరు తేవాలని చిన్నప్పుడే అనుకున్నాను. కానీ నాకేమో కొత్తవారితో మాట్లాడాలన్నా, నలుగురిలోకి వెళ్లాలన్నా బిడియంగా ఉండేది. నాన్న నా నుంచి అవన్నీ దూరం చేసి, నాలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపారు. ఆయన కష్టం, ప్రోత్సాహమే నన్ను టెన్నిస్‌లో భారత నంబర్ వన్ క్రీడాకారిణిగా తీర్చిదిద్దాయి. నా తొలి కోచ్ నాన్నే. ప్రత్యర్థి, పోటీదారుడు, విమర్శకుడు, దిక్సూచి కూడా ఆయనే. నా ఎదుగుదల కోసం నాన్న చేసిన త్యాగాలు ఎన్నో. మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన ఆయన... సరైన ఉద్యోగం దొరక్క తొలినాళ్లలో బస్సు కండక్టర్‌గా చేసేవారు. ఆ పని చేస్తూనే ఎంటెక్, ఎంబీఏ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. అప్పట్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఇప్పుడున్నంత జీతాలు లేవు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఒక చిన్న ఇంట్లో అద్దెకు ఉండేవాళ్లం. మా స్వస్థలం ఖమ్మం. నేను స్కూల్లో సరదాగా ఆటలు ఆడేదాన్ని. నాలోని ప్రతిభ గమనించిన మా నాన్న నన్ను మంచి క్రీడాకారిణిగా తయారు చేయాలనుకున్నారు.

పాత రాకెట్‌తో మొదలై...

ఒక రోజు మా నాన్న నన్ను సరూర్‌నగర్ స్టేడియంకు తీసుకెళ్లారు. లోపలికి వెళ్లగానే టెన్నిస్ కోర్టు కనిపించింది. టెన్నిస్ రాకెట్, బంతులు నన్ను ఆకర్షించాయి. ఆట నేర్చుకోవాలనుకున్నా. నాన్నకు చెప్పాను. కొత్త టెన్నిస్ రాకెట్ కొనడానికి ఆయన దగ్గర డబ్బులు లేవు. దాంతో ఐదొందల రూపాయలకు పాత రాకెట్ ఒకటి కొని నాకు ఇచ్చారు. దాంతోనే సాధన మొదలుపెట్టా. అక్కడ టెన్నిస్ కోర్టు ఉంది కానీ కోచ్ లేడు. యూట్యూబ్‌లో వీడియోలు చూసి, నాన్న నేర్చుకొని నాకు నేర్పేవారు. అలా నేర్చుకుని స్థానికంగా జరిగే పోటీల్లో పాల్గొని కొన్ని కప్‌లు కూడా గెలిచా. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఈ శిక్షణ సరిపోదు. దాంతో సికింద్రాబాద్ 'సిన్నెట్ టెన్నిస్ అకాడమీ'కి వెళ్లాం. కానీ ఫీజు చాలా ఉంది. అంత మేము కట్టలేమని చెబితే, కోచ్‌లు ప్రహ్లాద్ కుమార్ జైన్, రవిచంద్ర... నా ఆట చూసి నాకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అంగీకరించారు. అలా నా ప్రొఫెషనల్ టెన్నిస్ కెరీర్ ప్రారంభమైంది.

మూడు గంటలు బస్సులోనే...

శిక్షణ కోసం రోజూ మూడు గంటలు బస్సులో ప్రయాణించాల్సి వచ్చేది. ఉదయం ఐదున్నరకు ఇంటి దగ్గర బయలుదేరి నిజాం కాలేజీకి వెళ్లేదాన్ని. అక్కడ భాస్కర్‌రెడ్డి సార్ దగ్గర ఫిట్‌నెస్ శిక్షణ ఇచ్చేవారు. అది అవ్వగానే సికింద్రాబాద్‌లోని అకాడమీకి వచ్చి, మూడు గంటల పాటు టెన్నిస్ సాధన ఉండేది. మళ్లీ బస్సులోనే ఇంటికి వచ్చి, కొంచెం తిని కళాశాలకు వెళ్లేదాన్ని. స్నేహితుల నోట్స్ తీసుకుని ఉదయం జరిగిన పాఠాలు రాసుకొనేదాన్ని. సాయంత్రం బస్సు ఎక్కాక సీట్లు దొరికేవి కాదు. ఒకవేళ సీటు దొరికితే అలసటతో నిద్ర పట్టేసేది. అలా మా స్టాప్ దాటి హయత్‌నగర్ వరకు వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇవన్నీ నాతో కావడం లేదని ఇంట్లో ఏడ్చేశాను. దాంతో నాన్న తన ఉద్యోగం మానేశారు. నా శిక్షణ సమయాలకు అనుగుణంగా ఒక స్కూల్లో టీచర్‌గా చేరారు.

అదే పెద్ద మలుపు...

నా కఠోర సాధన, శ్రమ ఫలితంగా 2015లో రాష్ట్ర, 2016లో జాతీయ జూనియర్ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచా. అదే ఏడాది విజయవాడలో జరిగిన ఏజీటీఏ 50కే టోర్నీ ఓపెన్ కేటగిరీలో 15 ఏళ్ల వయసులోనే టైటిల్ కైవసం చేసుకున్నా. ఇక అక్కడ నుంచి వయసుతో సంబంధం లేకుండా జూనియర్ కాకుండా సీనియర్ విభాగంలోనే ఎక్కువగా ఆడడం ప్రారంభించా. మరోవైపు ఇంటర్మీడియేట్ పూర్తయింది. జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతున్నా. ఇక్కడ నుంచి మరో మెట్టు ఎక్కాలంటే ఏం చేయాలనే ఆలోచన మొదలైంది. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాలు ఉచిత విద్యతో పాటు టెన్నిస్‌లో మంచి శిక్షణ కూడా ఇస్తాయని తెలిసింది. టెక్సాస్‌లోని శామ్ హౌస్టన్ యూనివర్సిటీని సంప్రతించాం. వీసా దరఖాస్తుకు కావల్సినంత డబ్బు మా దగ్గర లేదు. నాన్న స్నేహితులు సుబ్రహ్మణ్యం, నీరజ్ కేడియా, మా బంధువులు కొందరు సాయం చేశారు. అందులో సీటు లభించాలంటే అంతర్జాతీయ పోటీలు ఆడిన అనుభవం ఉండాలి. దాని కోసం అదే నెలలో రెండు టోర్నీల్లో ఆడా. ఒక టోర్నీలో క్వార్టర్స్ వరకు వెళ్లా. రెండుసార్లు తిరస్కరణ తరువాత వీసా లభించింది. అప్పటివరకు ఇంట్లోవాళ్లను వదిలి ఎక్కడికీ వెళ్లలేదు. అలాంటిది వేరే దేశం వెళ్లాలంటే ధైర్యం చాల్లేదు. మా అమ్మ సుప్రియ నన్ను ప్రోత్సహించింది. కోచ్ ప్రహ్లాద్ సార్ కిట్ కొనిచ్చారు. అలా తొలిసారి విమానం ఎక్కాను.

అదే లోకం...

అమెరికా వెళ్లాక టెన్నిస్ తప్ప మరో ధ్యాస లేదు. అందరూ మూడు నాలుగు గంటలు సాధన చేస్తే, నేను ఐదారు గంటలు కష్టపడ్డా. నా పట్టుదల చూసి అక్కడున్న కోచ్‌లు నా గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. శిక్షణలో భాగంగా విదేశీ క్రీడాకారిణులతో ఆడడంవల్ల నైపుణ్యం పెరిగింది. శామ్ హౌస్టన్ యూనివర్సిటీ తరఫున వివిధ పోటీల్లో పాల్గొని 10కి పైగా ట్రోఫీలు నెగ్గా. వరుసగా రెండేళ్లపాటు ఉత్తమ క్రీడాకారిణి అవార్డు సాధించా. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి తిరిగి మన దేశానికి వచ్చా.

ఖర్చు ఏడాదికి కోటి...

అంతర్జాతీయ ర్యాంకింగ్‌ను మెరుగు పర్చుకోవాలన్నా, గ్రాండ్‌స్లామ్ వంటి టోర్నీల్లో పాల్గొనాలన్నా ఏడాదిలో కనీసం 25 టోర్నీల్లో ఆడాలి. ఇందులో నాలుగైదు పెద్ద టోర్నీల్లో గెలవాలి. అప్పుడే ర్యాంకింగ్ మెరుగవుతుంది. ఇందుకోసం ఏడాదికి నా శిక్షణ, విదేశాలకు ప్రయాణ ఖర్చులు, కోచింగ్ సిబ్బందికి కలిపి కోటి రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం టెక్‌వేవ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థ కొంతమేర సాయం చేస్తోంది. మిగిలిన వాటికి నాన్న కష్టపడాల్సి వస్తోంది. నా పరిస్థితిని గమనించి, ప్రభుత్వం చేయూతనందిస్తే మరిన్ని టోర్నీల్లో ఆడే అవకాశం ఉంటుంది. ఏదిఏమైనా ప్రపంచ మేటి క్రీడాకారుల్లో ఒకరిగా ఎదిగి నాన్న కల నెరవేర్చాలన్నది నా ఆశయం."

- ఎస్ఎస్‌బి సంజయ్

వారి తరువాత నేనే...

ఇప్పటివరకు నాలుగు ఐటీఎఫ్ టైటిళ్లు సాధించా. అందులో లాస్‌ఏంజెల్స్ ఐటీఎఫ్ టైటిల్‌ను భారత క్రీడాకారిణుల్లో సానియా మీర్జా, కర్మాన్ కౌర్ తర్వాత గెలిచింది నేను మాత్రమే. గత ఏడాది ప్రతిష్ఠాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ (ఫెడ్ కప్)లో పాల్గొన్న భారత జట్టులో కూడా స్థానం సంపాదించా. ఈ ఏడాది భారత నంబర్ వన్ ర్యాంక్‌ను అందుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో 1300కు పైగా ర్యాంక్‌తో మొదలై, కెరీర్ ఉత్తమ 284వ ర్యాంక్‌కు చేరుకున్నా. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్ వంటి గ్రాండ్‌స్లామ్‌ల్లో ఆడాలంటే నా ర్యాంక్ 240 దిగువకు రావాలి. వచ్చే నెలలో దుబాయ్‌లో ఒక టోర్నీ ఉంది. అందులో గెలిస్తే జనవరిలో జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం నా దృష్టి అంతా ఆ టోర్నీపైనే.



ఉబికిన గంగ

(5వ పేజీ తరువాయి)

మట్టం పెరిగింది. మేడ్చల్ జిల్లాలో భూగర్భజలాలు పెరిగాయి. నిత్యం నీటి కొరత ఎదుర్కొనే నగర శివారు మండలాల్లో భూగర్భజలాలు ఆశాజనకంగా ఉండడం విశేషం. దీంతో వచ్చే వేసవిలో శివారు మండలాల్లో నీటి ఇబ్బందులు పెద్దగా తలెత్తకపోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే రంగారెడ్డిజిల్లాలో అక్టోబరు నెలాఖరు నాటికి సగటు 7.71 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నట్లు నమోదైంది. ఆమనగల్‌లో 2.58మీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్ 3.66 మీటర్లు, నందిగామలో 3.72మీటర్లు, బాలాపూర్‌లో 4.5 మీటర్లు, కేశంపేటలో 4.53 మీటర్లు, కందుకూరులో 4.79మీటర్ల భూగర్భనీటి మట్టాలు నమోదయ్యాయి. ఇక వర్షాలు విస్తారంగా కురిసినప్పటికీ కొన్ని మండలాల్లో భూగర్భజలాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. తలకొండపల్లిలో 13.10 మీటర్లు, మంచాల 11.23 మీటర్లు, యాచారం 10.78 మీటర్లు, గండిపేట 10.17 మీటర్లు లోతులో భూగర్భజలాలు ఉన్నాయి.

హయత్‌నగర్‌లో అత్యధికం

గత మే నెలాఖరు నుంచి అక్టోబరు నెలాఖరు వరకు పరిశీలిస్తే రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా హయత్‌నగర్ మండలంలో భూగర్భజలాలు పెరిగాయి. హయత్‌నగర్ మండలంలో 11.27 మీటర్ల భూగర్భ నీటి మట్టం పెరగగా, శేరిలింగంపల్లిలో 9.86 మీటర్లు, సరూర్‌నగర్‌లో 9.32 మీటర్లు, శంకరపల్లిలో 9.08మీటర్ల నీటి మట్టం పెరిగాయి. అలాగే నందిగామలో 8.57మీటర్లు, తలకొండపల్లిలో 8.51మీటర్ల నీటిమట్టం పెరిగింది. ఇక అతి తక్కువగా గండిపేటలో 0.14 మీటర్ల నీటి మట్టం మాత్రమే పెరిగింది. ఈ ప్రాంతంలో జంట జలాశయాలు ఉన్నప్పటికీ ఇక్కడ అతి తక్కువగా భూగర్భజలాలు పెరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అలాగే మాడ్గులలో 0.91 మీటర్లు, మంచాలలో 1.92 మీటర్లు మాత్రమే భూగర్భజలాలు పెరిగాయి. ఇదిలా ఉంటే గత సెప్టెంబరు నెలాఖరుతో పోలిస్తే అక్టోబర్ నెలాఖరుకు దాదాపు 0.10 మీటర్ల భూగర్భజలాలు పెరిగాయి.

మూడు జిల్లాల్లో వర్షపాతం (మి.మీ)

జిల్లా	సగటు	కురిసిన వర్షపాతం	శాతం (పెరుగుదల)
రంగారెడ్డిజిల్లా	640.5	758.4	18
వికారాబాద్‌జిల్లా	714.4	963.9	35
మేడ్చల్‌జిల్లా	708.8	789	11

యాసంగికి ఢోకా లేనట్టే..

ఈ ఏడాది భారీగా కురిసిన వర్షాల కారణంగా భూగర్భజలాలు దండిగా పెరగడంతో ఉమ్మడి జిల్లాలో యాసంగి పంటలకు ఢోకా ఉండదని భావిస్తున్నారు. వర్షాలు బాగా కురవడంతో వానాకాలం పంటల సాగు కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా వరి సాగు మరింత పెరిగింది. నైరుతి రుతుపవనాలు కొనసాగుతున్నందున ఇంకా వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో భూగర్భజలాలు మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగా ఈ యాసంగిలో పంటలకు పెద్దగా ఇబ్బందులు ఉండవని, పుష్కలంగా నీరు లభ్యత ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. భూగర్భజలాలు అందుబాటులో ఉండడంతో యాసంగి పంటల సాగు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గురునాథ్‌రెడ్డి

బొంరాస్‌పేట్/దోమ/దౌల్తాబాద్/మోమిన్‌పేట్/కొడంగల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. కొడంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి ప్రారంభించారు. అంతేకాకుండా ఎంపీడీవో మహేశ్‌బాబు పాలెపల్లి, అయినాపూర్, బ్రహ్మణపల్లి, కిష్టాపూర్, కొండాయపల్లి, దిర్సంపల్లి గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొడంగల్‌లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవ్యానాయక్, కొటంరాములు, వెంకట్రాములు మాట్లాడారు. మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని అయ్యప్ప కాటన్‌మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ అన్నారు. మెట్లకుంట, ఏర్పుమళ్ల, చిలుముల్‌మైలారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు ఆరబెట్టిన, చెత్త తేమ లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఆర్‌డీవో శ్రీనివాస్ మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మీ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండాలి

కొడంగల్ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేకు ప్రజలు అందుబాటులో ఉంటూ ఎన్యూమరేటర్‌లకు సహకరించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నిర్వహించిన సర్వేను తనిఖీ చేశారు. సర్వేలో తప్పుకు తావు ఇవ్వకుండా ప్రతీ కుటుంబం నుంచి సమగ్ర వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కులగణనతో బీసీలకు మంచి రోజులు



ర్యాలీలో లాల్‌కృష్ణప్రసాద్, నాయకులు,విద్యార్థులు

పరిగి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనకు శ్రీకారం చుట్టడం, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడాన్ని హర్షిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పరిగిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల చౌరస్తాలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్ మాట్లాడారు. కులగణనతో బీసీల సంఖ్య తేలితే అప్పుడు బీసీ సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు. భవిష్యత్తులో బీసీలకు మంచి రోజులు రానున్నాయని డీసీసీ ప్రధానకార్యదర్శి కె.హణ్మంత్‌ముదిరాజ్, సీపీఎం కార్యదర్శి ఎం.వెంకటయ్యమాజీవైస్ఎంపిపిలు కె.సత్యనారాయణ, డి.అశోక్, పి.చిన్ననర్సింహులు, శివకుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్



పరిగి,నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్ అన్నారు. బుధవారం పరిగిలోని ఎస్వీ గార్డెన్‌లో సైబర్ క్రైంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రెడిట్‌కార్డుల మోసం, గుర్తింపుచౌర్యం, అపహరణ లాంటి నేరాలు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, వీటి పట్ల జాగ్రత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనేక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి మోసాలకు పాల్పడుతుంటారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియకుడా ఆన్‌లైన్ లావాదేవీలు చేయరాదని సూచించారు మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

వికారాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో 'డ్రగ్స్ తీసుకోవద్దు' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను, కుటుంబాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల వినియోగం ఒక ఫ్యాషన్‌గా భావిస్తున్నారన్నారు. యువత మంచి భవిష్యత్తు కోసం క్రీడలు, సామాజిక కార్యక్రమాలు, ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు రవీంద్ర యాదవ్, నిరోశా, రేణుకుమార్, జయరాం, మహేష్, మురళీ, పాల్గొన్నారు.

రేవ్ పార్టీలు జరిగితే ఎస్ఐ, సీఐలపై వేటు

ఐజీ సత్యనారాయణ • నవాబుపేట పీఎస్ సందర్శన



నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఐజీ సత్యనారాయణ

నవాబుపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఫాంహౌస్‌లలో ఫంక్షన్ల పేరుతో రేవ్ పార్టీలు జరిగితే అందుకు ఎస్సై, సీఐలపై వేటు తప్పదని ఐజీ సత్యనారాయణ అన్నారు. బుధవారం నవాబుపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పదేళ్ల క్రితం నేరాలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయన్నారు. రాత్రివేళ అక్రమ మైనింగ్ జరిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన వెంట ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ నవీన్‌కుమార్, ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కుల గణనతో సమగ్రాభివృద్ధి

- అధికారులు, ప్రజాప్రతినిధులు
- జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేతోనే రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్న కులాలు, ఇతర పేదలు ఆర్థికాభివృద్ధి చెంది రాజకీయంగా, సామాజికంగా రాణిస్తారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ఫరూఖ్‌నగర్‌లో ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్, స్పెషలాఫీసర్ రామారావు, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు తదితరులున్నారు.

చౌదరిగూడ : కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో సర్వేను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, కొందుర్గు మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు తదితరులున్నారు.

కొత్తూర్ : తీగాపూర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కులగణను ప్రారంభించి, ఇంటింటికీ స్టిక్కర్లను అంటించారు. ప్రత్యేకాధికారి లీనా, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, ఎంఈవో అంగోర్‌నాయక్, ఎంపీవో విజయలక్ష్మి, కార్యదర్శి సురేందర్, కాంగ్రెస్ నాయకులు శివశంకర్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, జె.సుదర్శన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, కావాలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : అందరినీ సమానంగా చూడడానికి ప్రభుత్వం కులగననను చేపట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పోమాల్‌పల్లిలో ఇంటింటికీ స్టిక్కర్లు వేసే సర్వేను ఆయన ప్రారంభించారు. అంతకుముందు గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల స్థితిగతులను తెలుసుకున్నరని తెలిపారు. ప్రత్యేకాధికారి రాజారత్నం, తహసీల్దార్ ఆజంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఎంఈవో చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వీరేశ్, యూత్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.


మంచాల : ఆరుట్లలో సర్వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో ఎమ్మెల్యే శంకర్ సర్వేను ప్రారంభించారు. జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ సర్వేపై అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ప్రత్యేకాధికారి రామారావు, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో బన్సీలాల్, ఏపీఎం నగేష్, ఏఈవో మనోహర్ తదితరులున్నారు.

నందిగామ : సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగాపూర్‌లో జరిగిన సర్వేలో వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ప్రత్యేకాధికారి సుధాకర్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల : ఆరుట్లలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. కార్యనిర్వాహక అధికారి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఉమారాణి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దారు ప్రసాద్ రావు, గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్ర సర్వే చేపట్టారు. తొలిరోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు. 24 గ్రామపంచాయతీలలో 14,854 మంది ఎన్యుమరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత పాల్గొన్నారు.

ఆమనగల్లు : సమగ్ర సర్వే ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. స్థానిక రైతు వేదికలో ఎంపీడీవో కుసుమ మాధురి, తహసీల్దార్ లలిత, కమిషనర్ వసంత, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్‌లతో కలిసి స్పెషలాఫీసర్ ఆదిలక్ష్మి సర్వేను ప్రారంభించారు. ఎంపీడీవో, తహసీల్దార్, కమిషనర్ గ్రామాల్లో పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. ఏవో శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కృష్ణ, లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. సర్వే తీరును ఎంపీడీవో సుజాత పరిశీలించారు. అలాగే అసమానత, వివక్షను, పేదరికాన్ని రూపుమాపడానికి తెలంగాణ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సర్వేను మైసిగండి గ్రామంలో ప్రారంభించారు. జవహర్‌లాల్ నాయక్, హీరాసింగ్, తదితరులున్నారు. సర్వేకు ప్రజాలంతా సహకరించాలని మండల ప్రత్యేకాధికారి డీటీడీవో రామేశ్వరీదేవీ కోరారు. కడ్తాల రైతు వేదికలో సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో సుజాత, తహసీల్దారు ముంతాజ్‌తో కలిసి ప్రారంభించారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యానాయక్‌తో నాయకులు, అధికారులున్నారు.

తలకొండపల్లి : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. సర్వే తీరును ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జునలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మాడ్గుల : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. ఎంపీడీవో పద్మావతి సర్వే తీరును పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ నర్సిరెడ్డి, ఎంపీవో వేజన్న తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం : మండలంతో పాటు అన్ని గ్రామాలు, తుక్కుగూడ మున్సిపాలిటీలో సర్వే ప్రారంభమైంది. మండలాభివృద్ధి అధికారి శైలజారెడ్డి మాట్లాడుతూ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. తుమ్మలూరు పంచాయతీ పరిధి మ్యాక్ ప్రాజెక్టులో సర్వే పనితీరును పరిశీలించారు. రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగించేందుకు రాహుల్‌గాంధీ ఆదేశానుసారం సీఎం రేవంత్‌రెడ్డి తలపెట్టిన కులగణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు అధికార యంత్రాంగానికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. తుక్కుగూడలోని కార్యాలయంలో మాట్లాడారు.

షాబాద్ : సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. పోతుగల్‌లో సర్వేను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.


షాద్‌నగర్ అర్బన్ : ఫరూఖ్‌నగర్‌లో స్టిక్కర్లు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చేవెళ్ల : సమగ్ర సర్వేను చేవెళ్ల మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో అధికారులు ప్రారంభించారు. ఇబ్రహీంపల్లి, ఈర్లపల్లి, మల్కాపూర్, అల్లావాడ తదితర గ్రామాల్లో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ప్రణాళిక అధికారి సౌమ్యలు సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల మండలం కమ్మెటలో సర్వేను తహసీల్దార్ కృష్ణయ్య పరిశీలించారు. అన్ని గ్రామాల్లో సర్వే ప్రశాంతంగా ప్రారంభమైందని ఎంపీడీవో హిమబిందు తెలిపారు. ప్రత్యేకాధికారి గోపీ కృష్ణ, ఎంపీవో విఠలేశ్వర్, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్ : సమగ్ర సర్వేను ఉద్యమంలా చేపట్టాలని తహసీల్దార్ రవీందర్ దత్ అన్నారు. పాల్మాకులలో సర్వేను పరిశీలించారు. పక్కాగా సమాచార సేకరణ జరగాలని సూచించారు. సర్వేకు ప్రజలందరు సహకరించాలని కోరారు. అధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : సర్వేలో భాగంగా ప్రజలు పూర్తి వివరాలను ఇవ్వాలని తహసీల్దార్ కె.గోపాల్, ఎంపీవో గీతలు కోరారు. కందుకూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. 35 గ్రామపంచాయతీల్లో సర్వే ప్రారంభించినట్లు తహసీల్దార్ తెలిపారు.


షాబాద్ : పోతుగల్‌లో సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి


మహేశ్వరం : తుమ్మలూరు మ్యాక్ ప్రాజెక్టులో సమగ్ర సర్వే నిర్వహిస్తున్న అధికారులు

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

మొయినాబాద్ రూరల్/చేవెళ్ల/యాచారం, నవంబరు(ఆంధ్రజ్యోతి): అధికారులు, సిబ్బంది గాలికుంటు నివారణ టీకాలను జీవాలకు తప్పనిసరిగా వేయాలని, నిర్లక్ష్యం చేయవద్దని పశువైద్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రెడ్డిపల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతీ గ్రామంలో పశువులకు టీకాలు వేయాలని సూచించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అహ్మద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని చేవెళ్ల మండల పశువైద్యురాలు శిరీష తెలిపారు. పట్టణ కేంద్రంలో పాడిపశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు చేయడంతోపాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేశారు. వైద్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు ప్రతీ రైతు పాడి ఉత్పత్తి పెంచుకోవాలని యాచారం మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రేఖ కోరారు. మండలంలోని నజ్దిక్‌సింగారంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ శేఖర్, డాక్టర్ బుచ్చి రెడ్డి, వెంకటయ్య, వసంత తదితరులు ఉన్నారు.


మొయినాబాద్ రూరల్ : రెడ్డిపల్లిలో టీకాలు వేస్తున్న డాక్టర్ రవికుమార్

రాష్ట్రాభివృద్ధికి సీఎం సాహసోపేత నిర్ణయాలు


మండ్లీ రాములుతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భవిష్యత్తును కాంక్షించి సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలకు ప్రజలంతా కలిసి రావాలని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి, పేదల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తీసుకొనే చర్యలను జీర్ణించుకోలేని విపక్షాలు అడ్డుకునే యత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలో ఈనెల 8న కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మండ్లీ రాములు ఆధ్వర్యంలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల విజయవంతంపై బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమావేశానికి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమనగల్లు లయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను రాములుతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు దేశవ్యాప్త ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మానయ్య, జిల్లా నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, బ్లాక్ ఉపాధ్యక్షుడు ఖలీల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, హీరాసింగ్, తదితరులున్నారు.

కానోకార్పస్ చెట్లను తొలగించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి, అన్మాస్‌పల్లి రోడ్డుకు, తలకొండపల్లి రోడ్డుకి రువైపులా, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న కానోకార్పస్ చెట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు అశోక్ కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేశారు. బీసీ సెల్ మండలాధ్యక్షుడు యాదయ్య, నాయకులు పురుషోత్తం, రాజేందర్‌గౌడ్, లక్‌పతినాయక్, నరేశ్‌నాయక్, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంచాల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) మండలంలో బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించారు. లోయపల్లి, బోడకొండ, మంచాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు.

ఎల్ఈడీ బల్బుల పంపిణీ

యాచారం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్ గ్రామానికి 28 ఎల్ఈడీ బల్బులను బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ మండల నాయకులు పడకంటి శేఖర్, బట్టుశ్రీనివాస్‌లు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. గ్రామంలోని ప్రతీ వార్డులో భూగర్భడ్రైనేజీ, సీసీ రోడ్లను వేయించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామానికి మరో 38 ఎల్ఈడీ బల్బులు తెప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మాల్ సంతకు ప్రత్యేకంగా స్థలం కేటాయింపునకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకులు గుండ్లపల్లి మురళి, భాస్కర్, మహేష్, జహంగీర్, గాల్లయ్య తదితరులున్నారు.

గట్టిప్పలపల్లిని మండల కేంద్రం చేసేవరకూ పోరాడతాం

తలకొండపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించే వరకూ పోరాటం కొనసాగిస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం ఆరో రోజుకు చేరాయి. దీక్షలో బోడెతండా వాసులు కూర్చున్నారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని వసుతుల ఉన్నాయని, 9 గ్రామ పంచాయతీలు, తండాలను కలిపి మండల కేంద్రంగా ప్రకటించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. దీక్షలో రమేశ్, రాములు, మల్లయ్య, జంగయ్య, శివ, రామిరెడ్డి, మాణిక్యరెడ్డి, జేఏసీ వైస్‌చైర్మన్ శరత్‌చంద్ర, అనిల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్

కేశంపేట, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామంలో బుధవారం రూ. 10లక్షలతో నిర్మించతల పెట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ప్రత్యేకాధికారి రాజారత్నం, తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఎంఈవో చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వీరేశ్, యూత్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కాపాడాలి

కందుకూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేదునూరులో పూర్వం నుంచి ఉన్న ఎర్రకుంటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, కుంటను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ బుధవారం తహసీల్దార్ కె.గోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. నేదునూరు గేటు నుంచి గ్రామానికి వెళ్లేదారి పక్కన ఎర్రకుంట ఉండేదని తెలిపారు. కానీ, మాజీ సర్పంచ్ లింగారెడ్డి కుటుంబ సభ్యులు ఆ కుంటలో మట్టిపోసి కుంటలో నీరు నిల్వకుండా చేశారని, హద్దులను గుర్తించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం రేవంత్‌ను కలిసిన కాసాని



మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. బుధవారం నగరంలో సీఎంను ఆయన నివాసంలో కలిసి తన కుమారుడి వివాహానికి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి శుభలేక అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

చౌదరిగూడ, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజల మధ్య ఉంటూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. చౌదరిగూడ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ ప్రజల పార్టీ అని తెలిపారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. మండలాధ్యక్షుడు హఫీజ్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అంజయ్య యాదవ్

'బుగ్గ జాతర'ను ఘనంగా నిర్వహించాలి

మంచాల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): బుగ్గ జాతరను ఘనంగా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. మంచాల మండల పరిధి ఆరుట్ల సమీపంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వర క్షేత్రంలో ఈనెల 15న ప్రారంభమయ్యే కార్తీక మాసంలో నిర్వహించే బుగ్గ జాతర ఏర్పాట్లపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీకనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని ఆయన అన్నారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

మొయినాబాద్ రూరల్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల దశలోనే ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకోవాలని, క్రీడాపోటీల్లో ధైర్యంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర రీజినల్ పాస్‌పోర్టు ఆఫీసర్ జొన్నలగడ్డ స్నేహజ తెలిపారు. మూడు రోజులుగా మండల పరిధిలోని ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ మీట్, సాంస్కృతిక పోటీలు కొనసాగాయి. ఈమేరకు బుధవారం సాయంత్రం ముగిశాయి. స్నేహజ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డీన్ రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపాల్ ఎస్వే రెడ్డి, ఏవో సురేష్, మట్టయ్య తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

తలకొండపల్లి : వెల్జాల్‌కు చెందిన సత్యమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌లు పరామర్శించారు. రూ. 6వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.6వేలు అందించారు. ఆయనతో జడ్పీ కో-ఆప్షన్ మాజీసభ్యుడు ముజుబుర్ రహెమాన్, నాయకులు తదితరులు ఉన్నారు.

'ఇందిరమ్మ' ఇంటి నిర్మాణ స్థల పరిశీలన

ఆమనగల్లు : ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి సంబంధించి బుధవారం ఎంపీడీవో కుసుమ మాధురి స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా ప్రతీ మండల కేంద్రంలో 400 గజాలలో మోడల్ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇంటి నిర్మాణానికి ఎంపీడీవో స్థలాన్ని పరిశీలించారు.

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలి

కందుకూరు : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య కోరారు. కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభలో మాట్లాడారు.

యూటీఎఫ్ మండల కమిటీ

యుటీఎఫ్ మండల నూతన అధ్యక్షుడిగా కె.రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కోశాధికారి జగన్నాథం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బుగ్గరాములు, ఉపాధ్యక్షులుగా ఎల్.ఈశ్వర్, అమృత, కార్యదర్శులుగా శేఖర్, సత్యానారాయణ, వెంకటాచారి, శ్రీరామ్, శ్రీలత, సద్గుణ, యదయ్య. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నజీర్‌హుస్సేన్, జిల్లా మహాసభ ప్రతినిధులుగా నర్సింహులు, జంగయ్య, లక్ష్మణ్‌నాయక్, బక్యానాయక్, రాజిరెడ్డి, విజయలక్ష్మి, జైపాల్‌లను ఎన్నుకున్నారు.

'సైన్స్ టాలెంట్ టెస్ట్'ను విజయవంతం చేయాలి

కందుకూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేడు(గురువారం) నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని యూటీఎఫ్ నాయకుడు జగన్నాథ్‌శర్మ కోరారు. కందుకూరు స్కూల్ కాంప్లెక్స్‌లో టాలెంట్ టెస్ట్‌కు సంబంధించి వాల్ పోస్టర్‌ను సంఘం నేతలతో కలిసి విడుదల చేశారు. గురువారం పాఠశాలల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లాస్థాయిలో, డిసెంబరు 14, 15, 16న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024ను విద్యార్థులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మొయినాబాద్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై మంగళవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు కథనం మేరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం పత్తికుంటకు చెందిన మంద వంశీ(21) మొయినాబాద్‌లో అద్దెకుంటూ జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో వంశీ అతడి స్నేహితులు శ్రీకర్, మధులు కలిసి భోజనం చేయడానికి బైక్‌పై అజీజ్‌నగర్ చౌరస్తా వైపు వెళుతున్నారు. హిమాయత్‌నగర్ చౌరస్తా సమీపంలో ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద బైక్ అదుపు తప్పి హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై డివైడర్ మధ్యలోని ఇనుప స్తంభాన్ని ఢీకొట్టింది. తీవ్రగాయాలు కాగా, స్థానికులు హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వంశీ మృతిచెందాడు. మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తల, మొండెం వేరుగా.. గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మొయినాబాద్ నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తఫా హిల్స్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం మేరకు.. మొయినాబాద్ సమీపంలో ముస్తఫా హిల్స్‌లో బుధవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో ఓ గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న మొయినాబాద్ పంచాయతీ కార్యదర్శి సుదర్శన్.. వెంటనే పోలీసులకు తెలిపాడు. వారు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా తల, మొండెం వేరుగా పడి ఉన్నాయి. బాడీ మొత్తం డీకంపోస్ అయినట్లు పోలీసులు గుర్తించారు. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నారు. కాగా, గుర్తుతెలియని వ్యక్తులు ఎక్కడో హత్యచేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసి ఉంటారనే కోణంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

నలుగురు దొంగల రిమాండ్

షాద్‌నగర్ రూరల్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే కాకుండా జడ్చర్ల, కడ్తాల, నందిగామ, శంషాబాద్, మహేశ్వరం, కందుకూరు, మంచాల మండలాల్లో ఉన్న రియల్ వెంచర్లలో ఉన్న విద్యుత్ స్థంభాలకు ఉండే అల్యూమినియం, విద్యుత్ వైర్లను, ఇనుప సామాన్లు దొంగిలించే నలుగురు దొంగలను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. శంషాబాద్ మండలం పాలమాకులకు చెందిన కట్ట శ్రీనివాస్, అదే మండలం పెద్ద తూప్రకు చెందిన కాకునూరి శ్రీకాంత్, నల్లగొండ జిల్లా బొమ్మల రామారం మండలం చీకటి మామిడికి చెందిన బానోత్ రాజు, ఉత్తరప్రదేశ్‌లోని కట్కుదార్ గ్రామానికి చెందిన దిల్‌వార్‌లు గ్యాంగ్‌గా ఏర్పడిపై పైన పేర్కొన్న మండలాల్లోని వెంచర్లలో దోపిడీలు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 20న ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి శివారులోని వెంచర్‌లో దొంగతనం జరిగినట్లు నడింపల్లి మాధవ వర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా పై వ్యక్తులు నేరం చేసినట్లు తేలిందన్నారు. నిందితుల నుంచి 4 సెల్‌ఫోన్లు, 2 నాలుగు చక్రాల వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు రూ.12.50లక్షలు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం స్వాధీనం

షాబాద్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన మహేష్ 20 క్వింటాళ్లు, లింగం 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కందుకూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సీఐ సీతారామ్ సూచించారు. బుధవారం గూడూరు గేటు వద్ద గల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు సైబర్ నేరాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోక్సో కేసులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మి, ఎస్సై సైదులు తదితరులున్నారు.


అవగాహన కల్పిస్తున్న సీఐ సీతారామ్

సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలి

మొయినాబాద్ రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన వైశాలి వీరారెడ్డి 'డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఎనలిటికల్ అండ్ బయో-ఎనలిటికల్' అంశంపై థీసీస్ చేసినందుకుగాను ఫార్మాస్యూటికల్ అనాలిసిస్‌లో పీహెచ్‌డీ పొందారు. ఆమెను బుధవారం చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అభినందించారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని చెప్పారు. యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌రెడ్డి, క్రిష్టోఫర్, రవీందర్, జగదీశ్వర్, శంకరయ్య, రాజు, పీఆర్వో గాదె రాంబాబు తదితరులు ఉన్నారు.


పీహెచ్‌డీ అందజేస్తున్న డాక్టర్ సాత్వికరెడ్డి

బీజేపీ సభ్యత్వాలకు స్పందన


నాయకులను సన్మానిస్తున్న బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి

కొత్తూర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. బీజేపీ సభ్యత్వాలు వందకు పైగా నమోదు చేయించిన బీజేపీ నాయకులను మండల కేంద్రంలో పార్టీ తరఫున వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వాలు తీసుకుంటున్నారని, టార్గెట్‌కు మించిన సభ్యత్వాలు నమోదవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కోకన్వీనర్ నర్సింహగౌడ్, మోహన్‌సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, బావండ్ల మాణిక్యం, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ బంద్ సంపూర్ణం

శంషాబాద్/శంషాబాద్ రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్వాసితుల కాలనీలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు నవగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ శంషాబాద్ ప్రఖండ ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పట్టణంలో కాషాయ జెండాలు చేతిలో పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను త్వరగా పట్టుకొని శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ ఏసీపీ కేఎస్.రావుకు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మల్కారం పీఏసీఎస్ చైర్మన్ సతీశ్, ఆర్బీనగర్ కౌన్సిలర్ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, రాజేందర్, హనుమంతు, మోహన్‌రావు, గోపాల్, జంగారావు, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.